MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 5 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ఖమ్మం నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి)**

ఖమ్మం నగరంలోని పలు రెస్టారెంట్లు వివిధ రకముల మసాలా దినుసులు (స్పైసెస్) పచ్చళ్ల తయారీ స్వీట్స్ తయారీ కేంద్రాలపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ విభాగం ఉన్నతాధికారులు ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి శివలీల ల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి పి. స్వాతి శ్రీషిక సిహెచ్ లోకేష్ శరత్ లతో కూడిన బృందం ఖమ్మం పట్టణంలోని వైరా రోడ్ లో గల పిఎస్కే ఫుడ్స్ అండ్ స్పైసెస్ ఎన్టీఆర్ సర్కిల్ లో గల జీపి రెడ్డి ఘీ స్వీట్ షాప్ ఐస్ క్రీమ్ యూనిట్ పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

2లో

# వాట్సాప్ డీపీలతో జాగ్రత్త

## ప్రముఖుల ఫొటోలతో సైబర్ మోసాలు

## ఉన్నతాధికారులు, ఐఏఎస్‌లు,పోలీసుల పేరుతో మెసేజ్‌లు

సైబర్ నేరగాళ్లు ఫేక్ వాట్సాప్ డీపీలతో మోసాలు చేస్తున్నారు. ఈ మోసానికి కేవలం సామాన్యులే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, జడ్జీలు, ఆర్మీ అధికారులు.. ఒకరేమిటి.. ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద లిస్టే అవుతుంది. తాజాగా ఐఏఎస్ అధికారిణి డా.జి.సృజన పేరుతో ఒక ఫేక్ వాట్సాప్ ప్రొఫైల్ క్రియేట్ చేసి అధికారులను డబ్బులు అడుగుతూ వేరే నంబర్ల నుంచి మెసేజ్ పెట్టినట్లుగా సైబర్ క్రైమ్ ఆమె పర్సనల్ సెక్రటరీ మణికంఠేశ్ వ్యవహారంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సృజన పేరుతో నేపాల్‌కు సంబంధించిన ఫోన్ నంబర్‌తో ఒక ఫేక్ ఐడీ క్రియేట్ చేసి ఫేక్ వాట్సాప్ అకౌంట్ రన్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముగ్గురు జిల్లా సంక్షేమ అధికారులకు అర్జెంట్‌గా ఆర్థిక సహకారం అందించాలంటూ ఆమె పేరుతో వచ్చిన మెసేజ్‌లతో అధికారిణి అలర్ట్ అయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. సైబర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# యూరియా కొరత.. రైతుల గోస


- యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతంగం
- సహకార సంఘాల నుంచి సరఫరా చేయాలంటున్న రైతులు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** రైతులకు సాగు సమయం వచ్చిందంటే కష్టాలు తప్పవు. ప్రతి ప్రాంతంలో సీజన్‌లో ఎరువులు, పురుగు మందుల కొరత తీవ్రంగా ఇబ్బంది పెడుతూనే ఉంటుంది. సహకార సంఘంలో ఎరువులు అందకపోవడంతో రైతులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. కేవలం మూడు బస్తాల యూరియా కోసం రైతులు రాత్రి నుండే తమ కుటుంబాలతో లైన్‌లో నిలబడే పరిస్థితి ఏర్పడింది. మూడు బస్తాల యూరియా ఎరువుల టోకెన్ పొందడానికి ఆధార్ కార్డుతో సహా అవసరమైన పత్రాలతో ఒక ప్రత్యేకమైన లైన్ కడుతున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నామని అయిన కూడా తమకు యూరియా బస్తాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన యూరియా బస్తాలను ఎకరాకు రెండు



సంచులు మాత్రమే ఇవ్వడంతో అది ఎటు సరిపోవడం లేదని వారు వాపోయారు. ప్రైవేట్ షాప్ లో తీసుకుందామంటే వారు యూరియా బస్తాల తో పాటు వేరే మందులు తీసుకోవాలని లేకుంటే యూరియా బస్తాలు ఇవ్వమని తమను ఇబ్బంది పెడుతున్నారని వారు వాపోయారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా బస్తాలు సహకార సంఘం ద్వారా అందచేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఖమ్మం నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ నందు వంట గది అపరిశుభ్రంగా ఉండడం రిఫ్రిజిరేటర్ కోల్డ్ ఛాంబర్ లలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మెయిన్ టైన్ చేయకపోవడం సుమారు 2 వేల రూపాయల విలువ కలిగిన 8 లీటర్ల కాలం చెల్లిన ఫ్రూట్ క్రషెస్ సుమారు 19 వేల రూపాయల విలువ గల 40 కిలోల కాజు షాజీరా నూడిల్స్ ఇతర ముడి సరుకులపై లేబుల్ డిఫెక్ట్స్ కలిగి ఉండడం అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన కూరగాయలను గుర్తించి హోటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్ ఎస్ఎస్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే వైరా రోడ్ లో గల పిఎస్కే ఫుడ్స్ అండ్ స్పైసెస్ లో విస్తృత తనిఖీలు చేయగా ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం తయారీ కేంద్రంలో తగిన లైటింగ్ వెంటిలేషన్ లేకపోవడం ప్లాస్టిక్ డ్రమ్ములలో పచ్చళ్లను నిల్వ ఉంచడం ముడి సరుకులు నిల్వ ఉంచడానికి సరైన స్టోరేజ్ సదుపాయాలు లేకపోవడం ఆహార పదార్థాలు ముడి సరుకులపై ఈగలు ఉండడం గుర్తించి లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన రెడీ టు ఈట్ సేవరీస్ మినప్పప్పు రాక్ సాల్ట్ బెల్లం నూనె నెయ్యి మొదలగు పదార్థాలను గుర్తించి యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన టాస్క్ ఫోర్స్ హెడ్ వీ జ్యోతిర్మయి బృందం వాటిని సీజ్ చేసినట్లు అనుమానిత శాంపిళ్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ హెడ్ తెలిపారు. ఎఫ్.ఎస్.ఎస్. చట్టం 2006 ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేశారు. వైరా రోడ్ లో గల ఐబాకో ఐస్ క్రీమ్ యూనిట్లో సరైన పేరుతో లైసెన్స్ లేకపోవడం అపరిశుభ్ర వాతావరణంలో ఐస్ క్రీములు చాక్లెట్లు నిల్వ ఉంచడం తయారీ ఎక్స్పైరీ డేట్ లను వినియోగదారులకు సరైన విధములో డిస్ ప్లే చేయకపోవడం అపరిశుభ్ర వాతావరణంలో రిఫ్రిజిరేటర్లలో చాక్లెట్లు ఇతర పదార్థాలను నిల్వ ఉంచడం సరైన పెస్ట్ కంట్రోల్ పద్ధతులను పాటించకపోవడంతో యాజమాన్యానికి నోటీసులు అందించడం జరిగింది. ఎన్టీఆర్ సర్కిల్ లో గల జిపి రెడ్డి ఘీ స్వీట్స్ లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో కేక్స్ తయారు చేయడం కేక్స్ ఇతర స్వీట్స్ తయారీలో హానికర రసాయనాలు కలిగినటువంటి రంగులు కలపడం ప్లాస్టిక్ బకెట్లలో క్రీమును నిల్వ ఉంచడం ఈగలతో కూడినటువంటి కేకు ను నిల్వ ఉంచడం 20 వేల రూపాయల విలువగల ఐదు కిలోల కాలం చెల్లిన చెర్రీస్ ఫ్రూట్ క్రషెస్ గుర్తించి వాటిని ప్రజారోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన సుమారు 30 వేల రూపాయల విలువ గల 15 కిలోల కన్ఫెక్షనరీ పదార్థాలు డ్రై ఫ్రూట్స్ మిస్సలేనియస్ పదార్థాలను సీజ్ చేయడం జరిగింది. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి నిలువ చేసి రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని ప్రజలకు స్వచ్ఛమైన శుచి శుభ్రత గల ఆహార పదార్థాలను ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వంకాయలపాటి జ్యోతిర్మయి సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారని హెచ్చరించడం జరిగింది. ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# స్వామి వివేకానందకు ఘన నివాళులు




బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) స్వామి వివేకానంద 123వ వర్ధంతి సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత అనిల్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ లోని వివేకానంద చౌరస్తా వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళల కు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, గౌరవ అతిథితులుగా రాష్ట్ర బంజారా సంఘం నాయకులు దీప్ లాల్ చౌహాన్, మాజీ కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప, సిద్దాల లావణ్య బీరప్ప, బొక్క రాజేందర్ రెడ్డి, దొమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, మాదారి సురేఖ రమేష్, గడ్డమీది రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య గౌడ్, మాజీ టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి, బొమ్మర బోయిన యాదగిరి ముదిరాజ్ , జ్ఞానేశ్వర్ చారి, సుర్వీలతా శేఖర్ గౌడ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు బొమ్ము కంటి దయానంద్ ముదిరాజ్, అబ్బనమోని గోపి యాదవ్, నాయకులు మామిడి సుదర్శన్ రెడ్డి, ఐతరాజు వెంకటేష్, కర్రే వెంకటేష్ కురుమ, జమాల్ పూర్ బాల్ రాజ్, దండు మహేందర్, హాతీరామ్ నాయక్, మహిళా నాయకురాలు బిందు స్వామి వివేకానంద అభిమానులు పాల్గొన్నారు.



# నాటు సారాపై మర్రిగూడ ఎస్ఐ ఉక్కుపాదం.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి, ఇల్లీగల్ దందాలపై, గంజాయి రవాణాపై దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో మండలంలో అక్రమ రవాణాలపై ఫోకస్ పెంచిన కృష్ణారెడ్డి, నాటుసారాపై గురి పెట్టారు. నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని, వెంకెపల్లి తండా సమీపంలో నాటుసారా తయారు చేసి విక్రయిస్తున్నారని తెలుకొని, సిబ్బందితో కలిసి జటావత్ దశరథ పొలం వద్దకు వెళ్లి చూడగా, మూడు లీటర్ల నాటు సారా, తొమ్మిది బస్తాలలో రెండు క్వింటాల్ల నల్లబెల్లం, పది కిలోల పటికను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నాటుసారాపై ఉక్కుపాధం మోపిన ఎస్ఐని మండల ప్రజలు కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఇల్లీగల్ దందా చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, లాఅండ్ఆర్డర్ ని దెబ్బ తీసే వారిపై పోలీస్ నిఘా ఉంటుందని అన్నారు. బెల్లం పట్టివేతలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ కృష్ణారెడ్డిని, సిబ్బందిని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్ రెడ్డి, రైటర్ వహిద్ పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి యువకుడు మృతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఎల్లికటె గ్రామానికి చెందిన జక్కులి మత్స్యగిరి వయస్సు 22 సంవత్సరాలు వివరాల్లోకి వెళ్తే గత కొద్ది రోజులుగా కడుపు నొప్పి సమస్యతో బాధపడుతున్న మత్స్యగిరి రోజుల పొలం వద్దకు బర్రెలను కట్టేసి రావడానికి వెళ్లి కడుపునొప్పి మొదలు కావడంతో పొలం వద్ద ఉన్న పురుగుల మందు తాగగా చికిత్స నిమిత్తం హాస్పటల్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలో చనిపోయాడు మృతుడి భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు



# చేనేత సమస్యలు పరిష్కరించాలి

**సంస్థాన్ నారాయణపురం, జూలై 04(క్రైమ్ మిర్రర్):** సంక్షోభంలో ఉన్న చేనేత పరిశ్రమను గట్టెక్కించేందుకు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కర్నాటి మారయ్య ప్రభుత్వాన్ని కోరుతూ సంస్థాన్ నారాయణపురం తహసీల్దార్ కు వినతి పత్రం శుక్రవారం అంద జేశారు. సంస్థాన్ నారాయణ పురానికి మూడేళ్ల క్రితం చేనేత క్లస్టర్ కు మంజూరైన రూ.75 లక్షలు వెంటనే విడుదల చేసి పనులు చేపట్టాలని కోరారు. సంస్థాన్ నారాయణపురం చేనేత సహకార సంఘంలో 390 మంది సభ్యులు ఉన్నారని, వారు ఏడాదికి 5000 పట్టు చీరలు ఉత్పత్తి చేయగలరని తెలిపారు. ఆ చీరలను టెస్కో ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రొక్యూర్మెంట్ ఆర్డర్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక చేనేత సహకార సంఘానికి నాబార్డు ద్వారా రూ. 18 లక్షలు క్యాష్ క్రెడిట్ మాత్రమే ఇచ్చారని అది పెట్టుబడికి సరిపోనందున రూ.ఒక కోటికి పెంచాలని, క్యాష్ క్రెడిట్ రుణాన్ని మాఫీ చేయాలని కోరారు. చేనేత మగ్గాలన్నింటికీ జియో ట్యాగ్ చేయించాలని, చేనేత పొదుపు పథకంలో గతంలో మాదిరిగా ముగ్గురు అనుబంధ కార్మికులకు అవకాశం ఇవ్వాలని,



40% నూలు రాయితీ పథకాన్ని పునరుద్ధరించాలని, జియో టాక్ ఉన్న ప్రతి మగ్గానికి లక్ష చొప్పున వడ్డీ లేని రుణం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ వినతి పత్రాలను ముఖ్యమంత్రికి, చేనేత జౌళి శాఖ మంత్రి కి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు పంపినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో చేనేత పారిశ్రామికులు పగిడిమర్రి విష్ణు, సురపల్లి జనార్దన్, గంజి వెంకటేశం, గంజి శీను, రాములు, అంజయ్య, చెరుపల్లి లక్ష్మయ్య, అంజయ్య, దోర్నాల శ్రీనివాస్, సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ క్యాంపును ఆకస్మిక తనిఖీ చేసిన ఎడ్యుకేషన్ జిల్లా కో ఆర్డినేటర్

**గుండాల క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా:** ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు ఫిజియోథెరపీ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ పెసర లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల గుండాల లోని భవిత కేంద్రంలో ఏర్పాటుచేసిన ఫిజియోథెరపీ క్యాంపును ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ వారంలో మంగళ, శుక్రవారం రోజులలో ఫిజియోథెరపీ సేవలను మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు ఇంకా ప్రభుత్వము ప్రతి మండలంలో భవిత కేంద్రము, సి డబ్ల్యు ఎస్ ఎన్ ఫ్రెండ్లీ టాయిలెట్స్ కోసము 9 లక్షల రూపాయలను మంజూరు చేయగా స్థల పరిశీలన చేశాడు. అనంతరము మండల విద్యా వనరుల కేంద్రం గుండాలను తనిఖీ చేసి మాట్లాడుతూ నూతన పాఠ్యపుస్తకాల వివరాలను పాఠశాల వారీగా ఆన్లైన్ చేయాలని మరియు ఏకరూప దుస్తుల కోసం పెరిగిన విద్యార్థుల వివరాలను పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బందెల స్వప్న లత, స్పెషల్ ఎడ్యుకేటర్ టీచర్ ఎన్ సుచరిత, ఐఇఆర్పి కుందారపు సత్యం, సి ఆర్ పి లింగయ్య ,మండల ఎంఐఎస్ దేవన బోయిన నరేష్, కంప్యూటర్ ఆపరేటర్, హనీపు , మెసెంజర్ ఎర్రవెల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్

- విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
- తమ భవిష్యత్తు కోసం సహకరిస్తున్న తల్లిదండ్రులకు ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** శుక్రవారం జిల్లా కేంద్రంలోని నాగవరం లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్, డిగ్రీ కళాశాలలను, మరికుంట లో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను, అదేవిధంగా సాయి నగర్లోని బాలుర మైనారిటీ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల,వల్లబ్ నగర్ లోని మైనారిటీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులు ఎప్పుడు కూడా తాము ఏ విషయంలోనూ వెనకబడి ఉన్నామని అనుకోవద్దని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎప్పటికప్పుడు విద్యార్థులందరూ జనరల్ నాలెడ్జ్ పెంపొందించుకోవడమే కాకుండా, అన్ని అంశాలలో అప్డేటెడ్ గా ఉండాలన్నారు. ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్ నాగవరంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల( పెద్దమందడి) లో కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు గణిత పాఠ్యాంశాలను బోధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గణిత శాస్త్రానికి సంబంధించి పలు ప్రశ్నలను అడిగి విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు నోటు పుస్తకాలను బహుమతిగా అందజేశారు. డిఆర్డిఓ ఉమాదేవి, మైనారిటీ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, ఆయా గురుకులాల ప్రిన్సిపాల్ లు సరస్వతి, విజయలక్ష్మి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# పాల సంఘం చైర్మన్ గా ఎండి అక్బర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు





**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని అనంతరం గ్రామంలో పాల సంఘం చైర్మన్ ఎండి అక్బర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎండీ అక్బర్ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో నూతన డైరెక్టర్లు చొప్పరి శ్రీశైలం ఆది వెంకట రాములు మాజీ ఉపసర్పంచ్ సోమనర్సయ్య మాజీ వార్డ్ మెంబర్ కుమ్మరి కుంట్ల స్వామి పాల సంఘం మాజీ చైర్మన్ నూనె ముంతల యాదయ్య ఇట్టబోయిన నాగరాజు కాంగ్రెస్ నాయకులు పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాటాలు మరువలేనివి

- మునుగోడులో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు
- కేయుసిఎస్, సిపిఐ ఘన నివాళులు

మునుగోడు క్రైమ్ మిర్రర్ : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి మండల కమిటీ , సీపీఐ, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. నిజాం నిరంకుశత్వాని త్వరలో దురాగతాలను దిక్కరించిన గొప్ప వీరుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుడైన మొట్టమొదటి బహుజన వీరుడు దొడ్డి కొమురయ్య అని గుర్తుకు తెచ్చారు..ఆయన సేవలు మరువలేనివి అన్నారు..సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,లాలూ, బండమీది యాదయ్య, ఈదులకంటి కైలాస్, ఉప్పునూతల రమేష్, బండారు శంకర్,బెల్లం శివయ్య,రెవెల్లి అంజయ్య,జిల్లా నాయకులు బండారు శంకర్, కురుమ యువచైతన్య సమితి మండల అధ్యక్షులు బండారు శ్రీనివాస్,మాలిగ యాదయ్య,బండారు మహేష్,బిజిని పరమేష్,నాగరాజ్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కాలువలో భారీ కొండచిలువ..

**9 అడుగుల కొండచిలువను స్నేక్ సొసైటీ అధ్యక్షుడు చీర్ల కృష్ణ సాగర్ ఆధ్వర్యంలో బంధించారు.**

**వనపర్తి ప్రతినిధి క్రైమ్ మిర్రర్:** శుక్రవారం రోజు పెద్దమందడి మండలం మోజెర్ల గ్రామ శివారులో శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి ప్యాకేజీ 19 కెనాల బిర్జి మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి బ్రిడ్జ్ కింద అడవి పందులు ఏర్పాటు చేసుకున్న పెద్ద రంధ్రంలో కొండచిలువ కూలి రామస్వామి చూసి అక్కడే ఉన్న ఇరిగేషన్ ఏఈ రమేష్ కాంట్రాక్టర్ ధనుంజయ్ విషయాన్ని తెలియజేశారు పామును చూసిన ఏ ఈ రమేష్ కొత్తకోటలో ట్రాఫిక్ లో పనిచేస్తున్న సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షులు కృష్ణ సాగర్ కి ఫోన్ చేసి సమాచారాన్ని ఇచ్చారు మధ్యాహ్నం పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చేరుకొని బ్రిడ్జి కింద ఉన్న కొండచిలువను చూసి పామును బయటకి తీయడం కష్టంగా ఉంటుంది అని తెలిపారు, అక్కడే ఉన్న హిటాచి మిషన్ సహాయంతో బ్రిడ్జి కింద గుంత తీసిన అనంతరం గుంతలోకి వెళ్లి 11అడుగుల పెద్ద కొండచిలువను అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల నుంచి వనపర్తి జిల్లా ప్రాంతాలలో జంతు జాతులు,పక్షులు, ప్రాణులు వృద్ధి పెరిగిందని అందుకు కారణం ఇక్కడ పుష్కలంగా నీళ్లు ఉండడం తోనే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పంట పొలాల్లోకి అడవి జంతువుల పాముల సంఖ్య పెరిగింది కాబట్టి సమీప గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరికైనా అడవి జంతువులు పాములు కనబడితే నాకు సమాచారం ఇవ్వవలసిందిగా తెలిపారు. బంధించిన కొండచిలువను పెద్దమందడి సెక్షన్ ఆఫీసర్ నరేష్ సూచన మేరకు అడవి ప్రాంతంలో వదిలేస్తామని తెలిపారు , ఈ కార్యక్రమంలో సాగర్ స్నేక్ సొసైటీ సభ్యుడు చిలుక కుమార్ సాగర్, కాంట్రాక్టర్ ధనుంజయ్, మన్యం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మునుగోడులో రైతులకు ఉచిత కంది విత్తన సంచులు పంపిణీ**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రంలోని రైతు వేదికలో జాతీయ ఆహారభద్రత మిషన్ పథకం కింద రైతులకు ఉచిత కంది విత్తనాలు చిరు సంచులు పంపిణీ చేశారు..చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ పాల్గొని ఏడిఏ వేణుగోపాల్ తో కలిసి రైతులకు చిరు సంచులను అందజేసి మాట్లాడారు...రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు..రైతులకు పంట దిగుబడి పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.. ఏవో పద్మజ, మల్లేష్ ఏఈఓ లు యాదగిరి, వాహిద్, నరసింహ, మౌనిక ,నిఖిల్ రైతులు పాల్గొన్నారు.



## యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించుట కొరకు సాధన చేయాలి

**రామడుగు, జూలై 04(క్రైమ్ మిర్రర్):** దేశ ఔన్నత్యాన్ని నలు దిశల చాటి చెప్పిన యువకిశోరం స్వామి వివేకానంద అని, యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించుట కొరకు సాధన చేయాలి అని తహసిల్దార్ రాజేశ్వరి, మండల అభివృద్ధి అధికారి రాజేశ్వరి, రక్షక బట్టి అధికారి రాజు, మండల విద్యాధికారి వేణుగోపాల్ లు అన్నారు .జాతియ యువజన అవార్డు గ్రహిత అలువాల విష్ణు ఆధ్వర్యంలో శుక్రవారము ఉదయం రామడుగు మండలం వెదిరే ఎక్స్ రోడ్ వద్ద స్వామి వివేకానంద వర్ధంతిని పురస్కరించుకొని స్వామి వివేకానంద విగ్రహానికి, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు , ప్రజలు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది..అనంతరం వారు మాట్లాడుతూ యువత సన్మార్గంలో ప్రయాణించాలని కోరారు. స్వామి వివేకానందుడు కేవలం కొన్ని సంవత్సరాలు మాత్రమే బ్రతికిన ఆయనను నేడు మనం కూడా ఆదర్శంగా తీసుకుంటున్నామంటే కారణం ఆయన యొక్క దార్శనికతనే ముఖ్య కారణమని అన్నారు..విశ్వమంతా ఆధ్యాత్మిక వివేకానంద చేరపలేని జ్ఞానాన్ని విశ్వమంతా భారతీయ విలువల పంట వ్యక్తిత్వ వికాస ఋషి వివేకానంద పడి లేచే కెరటాన్ని ఆదర్శంగా చూడమని మందలో ఒక్కడివి కాక వందలో ఒకరివి కమ్మని వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం కోల్పోతామని అన్నార్థులు అనాథలు అవనిపై ఉండద్దని ఈ భూవిపై ఆకలితో కుక్క కూడా చావద్దని ఇనుప కండరాలు ఉక్కు నరాలు ఉన్న యువకులని వజ్రమంటి మనసు ఉన్న భరతమాత పుత్రులు ఈ దేశ తలరాతను మారుస్తానన్న స్వామి వివేకానంద ఆలోచనలతో నేటి యువత ముందుకు సాగాలని అన్నారు ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు మాట్లాడుతూ తెలంగాణ




ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి తెలంగాణకు నూతన యువజన విధానాన్ని ప్రకటించి, యువజన సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ, స్వామి వివేకానంద జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ పార్టీల నాయకులు మేకల ప్రభాకర్ యాదవ్, జవ్వాజీ హరీష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలరహిత తెలంగాణగా మార్చేందుకు ప్రతి ఒక్క యువత కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, వివిధ పార్టీల నాయకులు నాగుల రాజశేఖర్ గౌడ్ ,మోడీ రవి, నేరెళ్ల ఆంజనేయులు గౌడ్, లేఖ రాజు, కిరణ్ తేజ, యువజన సంఘాల సమితి నాయకులు అమ్మిరి శెట్టి భూమిరెడ్డి, కొలిపాక కమలాకర్, గుండేటి శ్రీనాథ్, పన్యాల అశోక్ రెడ్డి, అలువాల శంకర్, పోచంపల్లి నరేష్, కటకం మనీష్, కొల్లురి అనిల్, అక్షయ్ యాదవ్, అశోక్, ఐలయ్య, సందీప్, సాయి ప్రసాద్, శ్రీనివాస్, సాయి కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : పిన్నింటి నరేందర్ రెడ్డి




**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతినెల 4 వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి చెల్లించాలని బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.. మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి యుపిఎస్సి తరహాలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి అసెంబ్లీ సమావేశాల్లో చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికల ముందు నిరుద్యోగులకు హామీ ఇచ్చి , అధికారంలోకి రావడానికి ఓట్లకోసం నిరుద్యోగులను నమ్మించి మోసం చేశారని తీవ్రంగా మండిపడ్డారు.. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించి నోటిఫికేషన్లు విడుదల చేయాలని లేని నిరుద్యోగుల కోసం ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాని హెచ్చరించారు.. బీజేవైఎం మండల అధ్యక్షులు ఓడిగ స్వామి ,నాయకులు పెరుమాళ్ళ శ్రీరామ్ కుమార్, దొటీ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడంలో శాకంబరిదేవిగా దర్శనం..

**శ్రీ అంబా భవాని మాత శాకంబరిదేవిగా దర్శనమిచ్చింది. దాదాపు వేయి కిలోల కాయగూరలు, పండ్లుతో అమ్మవారి విగ్రహాన్ని అలంకరించారు.**

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:**వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణం లో కొలువై ఉన్న శ్రీ అంబా భవాని మాతగా కొలిచిన వారికి శక్తి స్వరూపిణిగా కొత్తకోట గ్రామాన్ని అభివృద్ధి మార్గాన నడిపిస్తూ భక్తులకు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలను ప్రసాదించి వరాలిస్తున్న మహా మహిమాన్వితురాలు భవాని మాత కు ఇష్టమైన ఆషాఢమాసం రెండవ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పలు రకాల కూరగాయలతో శాకాంబరీ మాత గా భక్తులకు దర్శనమిచ్చింది ఆలయ ప్రధాన అర్చకులు మఠం సాదాశివయ్య , మఠం ఆనందయ్య ప్రత్యేక పూజలు ,అభిషేకాలు,అష్టోత్తరాలు నిర్వహించారు. కొత్తకోట పట్టణ మహిళలు 41 రకాల పిండివంటలతో పుట్టింటి సారేగా అమ్మవారికి నైవేద్యం సమర్పించి అర్పించారు ప్రత్యేక పూజలు సందర్భంగా మహిళలు పెద్దఎత్తున ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పొగాకు అనీల్ కుమార్ కొత్తకోట గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు...








# నిరుద్యోగ సమస్యలపై పోరాడితే అక్రమ అరెస్టులా

- అరెస్టులను ఖండించిన డివైఎఫ్ఐ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో సెక్రెటరీయెట్ కార్యక్రమానికి తరలివెళ్ళకుండా మునుగోడులో పోలీసులు డివైఎఫ్ఐ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు.. నిరుద్యోగ సమస్యలపై కోట్లాడుతుంటే అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు..ప్రభుత్వ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు..ముందు ముందు పెద్దఎత్తున్న పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.. డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి మిర్యాల భరత్, యాసరాని వంశీకృష్ణ, యాట శ్రీకాంత్, పగిల్ల యాదయ్య పాల్గొన్నారు..

# టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల కేంద్రంలో 2025-26 సంవత్సరానికి టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటాచారి పాల్గొని ఉపాధ్యాయ సమస్యల గురించి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి పిఆర్సి రిపోర్టును ప్రభుత్వం త్వరగా తెప్పించుకొని మెరుగైన పిఆర్సి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గుండాల అధ్యక్షులు మాట్లాడుతూ నగదు రహిత వైద్యం అందించే హెల్త్ కార్డులను త్వరగా జారీ చేయాలని , ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటాచారి గుండాల మండల అధ్యక్షుడు మానుపాటి యాదయ్య ప్రధాన కార్యదర్శి పులకరం వెంకటేష్ ఉపాధ్యక్షులు బీరం వెంకటరామిరెడ్డి కోశాధికారి బత్తుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# వంట కార్మికుల పెండింగ్ బిల్లులు, విడుదల చేయాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా
- అధ్యక్షుడు సతీష్ యాదవ్

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** పాఠశాల మధ్యాహ్న భోజన వంట కార్మికుల పెండింగ్ బిల్లులు, వెంటనే విడుదల చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ బడులలో ఉంటే వంట చేసే వారికి 18 నెలలుగా బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వం ఉందని బియ్యం తప్ప మిగతా 32 వస్తువులు వారే తెచ్చుకుని పిల్లల కడుపు నింపుతున్న వంట చేసే మహిళలు తమ ఒంటి మీద ఉన్న బంగారం అమ్ముకుని వంట చేసే సామాను తెచ్చి పిల్లలకు కడుపు నింపుతున్నారని అన్నారు. తెచ్చిన పంట సామాన్లకు ప్రభుత్వం వారితో డబ్బులు పెట్టించి కష్టం చేయించి సంవత్సరాలుగా బిల్లులు ఇవ్వకపోగా వారిని ఇబ్బంది పెట్టడం సరికాదని, వెంటనే వారికి బిల్లును చెల్లించాలని డిమాండ్ చేశారు, ముఖ్యమంత్రి చదివిన వనపర్తి పట్టణంలోని ఇలా ఉంటే మిగతా జిల్లాల పరిస్థితి ఏమని ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ విస్మయం వ్యక్తపరిచారు. వెంటనే కలెక్టర్ ఎమ్మెల్యే వనపర్తి లో ఉన్న పాఠశాలల వంట చేస్తున్న సిబ్బందికి బిల్లు చెల్లించాలని కోరారు,ఈ కార్యక్రమంలో కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య,



బొడ్డుపల్లి సతీష్, రామస్వామి, గంధం భరత్, నాగరాజు, మూర్తి తదితరులు పాల్గొన్నారు..

# అధికారుల నిర్లక్ష్యం... వృద్ధ దంపతులు ఇబ్బందులు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డు వెడల్పులు పనుల్లో భాగంగా చండూరు రోడ్లో ఓ వృద్ధ దంపతుల ఇంటిముందు సుమారు 15 రోజుల క్రితం రోడ్డు తొవ్వడం జరిగి పనులు చేపట్టకపోవడంతో ఇంట్లోనుండి వృద్ధ దంపతులు బయటికి వెళ్ళే పరిస్థితి లేక బందిగా చిక్కిపోయారు..దంపతుల అవసరాలకు బయటికి వెళ్ళలేక సరుకులు తోటి వారి సహాయంతో తెప్పించుకోవడం జరుగుతుంది.అధికారులు వెంటనే వృద్ధ దంపతులు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు..

# రాయగిరి గ్రామంలో దొంగల బెడద

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని రాయగిరి గ్రామం సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి కొంతమంది వ్యక్తుల జేబులో నుండి సెల్ ఫోన్స్ దొంగతనం చేస్తూ పట్టుబడ్డాడు గమనించిన స్థానికులు పోలీసులకు పట్టించారు దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి మహారాష్ట్ర నుంచి వచ్చాడని గుర్తించారు.



# మృతురాలి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (ఊర్కొండ):** ఊర్కొండ మండలంలోని తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన సల్వాది బాలమ్మ అనారోగ్యంతో బాధపడుతు గురువారం మృతి చెందింది..స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తలసాని అనిల్ రెడ్డి మృతురాలి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం తన వ్యక్తిగతంగా కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 5వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతర్ల తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భాషమోని రామంజనేయులు, మాజీ వార్డు మెంబర్ సల్వాది శేఖర్, నాయకులు గంజీ యాదయ్య, పాతర్ల చంద్రశేఖర్ భాషమోని శ్యామ్,అవుల శేఖర్, జిడ్డు కృష్ణయ్య, పాతర్ల రంజిత్, తదితరులు ఉన్నారు.

# యువతలో స్ఫూర్తి నింపే స్వామివివేకానంద బోధనలు నిరంతరం ఆదర్శనీయం

**బీవీపీ సంస్కార్ కన్వినర్ చినుకని యువరాజు**



**చౌటుప్పల్, జూలై 04(క్రైమ్ మిర్రర్):** యువతలో స్ఫూర్తి నింపే స్వామివివేకానంద బోధనలు నిరంతరం ఆదర్శనీయమని భారత్ వికాస్ పరిషత్ కొమురంభీమ్ శాఖ సంస్కార్ కన్వినర్ చినుకని చినుకని యువరాజు పేర్కొన్నారు. భారత్ వికాస్ పరిషత్ కొమరం భీం బ్రాంచ్ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వేదికపై భారత ఆధ్యాత్మిక గొప్పదనం చాటిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా పురపాలక పరిధిలోని తంగడపల్లిలో గల స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ కొమరంభీమ్ శాఖ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు మాట్లాడుతూ..స్వామి వివేకానంద గొప్ప ఆధ్యాత్మికవేత్త, యువతకు మార్గదర్శకుడని అన్నారు. స్వామి వివేకానంద జీవితం ఆత్మబలంతో కూడిన సందేశాలు ప్రతి యువకుల్ని మార్గదర్శనం చేస్తాయని తెలిపారు. ప్రపంచ వేదిక వి భారత ఆధ్యాత్మిక గొప్పదాన్ని చాటిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని కొనియాడారు. భారతీయ సంస్కృతి ఆధ్యాత్మికత గొప్పతనాన్ని, యువతలో స్ఫూర్తి నింపే ఆయన బోధనలు ఎప్పటికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బివిపి శాఖ అధ్యక్షులు చీకురి వెంకటేశం గౌడ్, కార్యదర్శి నేదనూరి గణేష్,రాచమల్ల వెంకన్న, బొల్లమోని శ్రీశైలం, గట్టు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# సకల వసతులతో 'సర్కార్ విద్య..!!

**నాణ్యమైన విద్యకు కేరాఫ్ ప్రభుత్వ పాఠశాలలు**

**అనుభవజ్ఞులైనటి ఉపాధ్యాయులచే విద్య బోధన**




**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలో చదువుకు నిలయాలుగా వెలుగొందుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయి. ప్రతి నిరుపేద విద్యార్థికీ నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నరు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ప్రశంసలు అందుతున్నాయి. పేద విద్యార్థులకు సకల వసతులతోపాటు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నారు. క్రీడలు, యోగా, ధ్యానం వంటి వాటిల్లోనూ తర్ఫీదునిస్తుండడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో వారి పిల్లలను చేర్పించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలు నేటి పోటీ ప్రపంచంలో విప్లవాన్ని సృష్టిస్తున్నాయి. ప్రతి విద్యార్థికీ ఆరోగ్యకరమైన పోషక విలువలు కలిగిన నిర్ణీత మెనూ ప్రకారం ప్రతి రోజూ ఆహారం అందిస్తున్నారు. సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నారు. మధ్యాహ్న భోజనంలో నెయ్యితోపాటు పచ్చడి అందిస్తున్నారు. రోజూ గుడ్డు, పండుతోపాటు ప్రతి నెలా నాలుగు సార్లు చికెన్, రెండు సార్లు మటన్‌తో కూడిన ఆహారం అందిస్తున్నారు.

# కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడిగా గాంధీ ఎన్నిక



**కోదాడ జులై 04 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ : కోదాడనియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ పిడమర్తి గాంధీ ఎన్నికయ్యారు. పట్టణంలోని వాగ్దేవి కళాశాలలో శుక్రవారం మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గాంధీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సహకరించిన మీడియా పెద్దలకు కృతజ్ఞతలు తెలియపరిచారు. ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి వద్దకు తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. అందరిని సమన్వయ పరిచి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు పూర్ణచందర్రావు, కుడుముల సైదులు, చింతలపాటి సురేష్, వెంకటనారాయణ, గంధం రాము, తోటపల్లి నాగరాజు, సిహెచ్ శ్రీకాంత్, లక్ష్మణ్, మధు, గోపాలకృష్ణ, చంద్రశేఖర్ ఏపూరి సునీల్ రత్నాకర్, పడిశాల నాగరాజు, మార్కాపుడి సంపత్, వాసు, నజీర్, కాసర్ల సత్యరాజు, కుర్ర రామారావు, , బుచ్చి రాములు, సతీష్, వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్ నగర్ లో టాస్క్15వ రీజినల్ సెంటర్ ప్రారంభోత్సవం

**పాల్గొన్న టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మహబూబ్ నగర్ నియోజకవర్గంలో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ 15వ శిక్షణ కేంద్రం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... టాస్క్ 15వ రీజినల్ సెంటర్ మహబూబ్నగర్లో ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఈ రీజినల్ సెంటర్ ద్వారా స్థానిక యువతకు వివిధ రంగాలలో వారికి కావాల్సిన నైపుణ్య తరగతులు నిర్వహించి, వారికి ఉపాధికి అవకాశాలు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో టాస్క్ పనిచేస్తుందని అన్నారు. టాస్క్ అనేది పరిశ్రమలు మరియు విద్యాసంస్థల మధ్య సంబంధాలను ఏర్పరచి, విద్యార్థులకు అందుకు తగ్గట్టుగా సిద్ధం చేస్తామని, టాస్క్ స్కిల్ సెంటర్ ద్వారా ముఖ్యంగా విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్, టెక్నికల్ ట్రైనింగ్, ఇండస్ట్రీ ఇంటరాక్షన్ లాంటి అంశాలపై తరగతులు నిర్వహించి, వారు ఎక్కువ ఉపాధిఅవకాశాలు పొందేలా కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ సి.ఇ.ఓ శ్రీకాంత్ సిన్హా, రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి, టాస్క్ ప్రతినిధుల బృందం, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం మీర్పేట్ కార్పొరేషన్ లోని చందనా చెరువు కట్టపై గల దొడ్డి కొమురయ్య విగ్రహానికి దొడ్డి కొమరయ్య కమిటీ అధ్యక్షులు సిద్ధల మహేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్య తిరేకంగా పోరాడి అమరుడైన బహుజన బిడ్డ దొడ్డి కొమురయ్య అని ప్రశంసిమిస్తూ దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం పనిచేస్తామని నినాదాలు ఇస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్లు సిద్ధల లావణ్య బీరప్ప, సిద్ధల పద్మా అంజయ్య, సిద్ధల లార్డ్స్ బీరప్ప, సిద్ధల మౌనిక శ్రీశైలం, మాజీ వార్డ్ సభ్యులు సిద్ధల జంగయ్య, జిల్లెల్గుడా కురుమ సంఘం షెల్వోజి బొడ్డు ధనరాజు, అచ్చిన అంజయ్య, చినింగి బాలరాజు, చినింగి రమేష్, అచ్చిన బాబు, అచ్చిన యాదగిరి, మేకల ప్రశాంత్, కర్రే వెంకటేష్, సిద్ధాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకి అన్యాయం జరిగితే సహించేది లేదు...

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, జులై 04 (క్రైమ్ మిర్రర్) :** ఏక్కడ ఏ కార్మికునికి అన్యాయం జరిగిన సహించేది లేదని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలో "స్నేనేత్ ఎంటర్ ప్రైజెస్ కంపెనీ" లో జితేంద్ర కుమార్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో పనిచేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల స్నేనేత్ ఎంటర్ ప్రైజెస్ లో పనిచేస్తున్న జితేంద్రకుమార్ మానేయడం జరిగింది. జితేంద్ర కుమార్ అనే కార్మికుడికి ఈ సంవత్సరం ఏప్రిల్ నెల వేతనం రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని ఎన్నిసార్లు అడిగినా జితేంద్ర కుమార్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు జితేంద్ర కుమార్ కు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక




నాయకుడు రవి హుటాహుటిన "స్నేనేత్ ఎంటర్ ప్రైజ్స్ కంపెనీ" వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి జితేంద్ర కుమార్ కి రావలసిన ఏప్రిల్ నెల వేత్తనం ఇప్పించాడు. కార్మికుడు జితేంద్ర కుమార్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలం లేని లబ్ధిదారులకు స్థల సేకరణ.



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల అనుసారం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరై, స్థలం లేని లబ్ధిదారులకు మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ శుక్రవారం స్థల సేకరణ చేశారు. ఇందుర్తి మేటిచందాపురం లోని సర్వే నెంబర్ 3లో, లబ్ధిదారులకు ఇంటి స్థలాన్ని కేటాయించినట్లు తహసీల్దార్ తెలిపారు. స్థలం లేని వారికి ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారానికి, లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ మొక్కను నాటి సంరక్షించాలి: శ్రీనివాసరావు

**కోదాడ జులై 04 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని జిల్లా పశు వైద్య పశు సంవర్ధక అధికారి దాచేపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు శుక్రవారం కోదాడ పట్టణంలోని ఏరియా పశు వైద్యశాల ప్రాంగణంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమం లో పాల్గొని ఒక మొక్కను నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పట్టణంలో ఉన్న ప్రజలు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి దానిని సంరక్షించినట్లయితే అది పెరిగి పెద్దదై మనకు నీడనిచ్చి మంచి ఫలాలను ఇస్తుందని తెలిపారు అలాగే మనం పీల్చుకునేందుకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించి మంచి ఆరోగ్యానికి దోహదపడుతున్నాయని తెలిపారు కోదాడ పట్టణంలో మొక్కలు నాటినట్లయితే ఆహ్లాదంగా వాతావరణాన్ని పచ్చదనంగా ఉంచుకునేందుకు గ్రీన్ పట్టణంగా తీర్చిదిద్దుకోవచ్చని ఆయన తెలిపారు, ప్రాంతీయ పశు వైద్యశాల వైద్యశాల అభివృద్ధికి, పశుపోషకులకు మెరుగైన సేవలకు, పశు సంరక్షణకు అన్ని విధాలుగా నిరంతరం కృషిచేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య సేవలు అభినందనీయమని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమములో డా పి పెంటయ్య అసిస్టెంట్ డైరెక్టర్, సిబ్బంది అఖిల్, చంద్రకళ మరియు కర్ణ తదితరులు పాల్గొన్నారు



# కూకట్ పల్లి డివిజన్ నుండి చలో ఎల్ బి స్టేడియం కు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు





### జెండా ఊపి బస్సులను ప్రారంభించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

**కూకట్ పల్లి, జులై 04 (క్రైమ్ మిర్రర్) :** ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఎల్ బి స్టేడియం లో జరిగే గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశానికి కూకట్ పల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ నుండి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, శేరిలింగంపల్లి నియోజక వర్గం నుండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ ల ఆధ్వర్యంలో సభకు తరలివెళ్తున్న బస్సులకు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, డివిజన్ మహిళా అధ్యక్షురా లు కృష్ణవేణి, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మందుల శివ కుమార్, ప్రగతి నగర్ వన్ ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్, పోసాల రాజు, శ్రీకాంత్ రెడ్డి,అరుణ, సులోచన, కృష్ణ, సోఫన్, నాగార్జున, వాసు, మేఘనాథ్, బొట్టు రాజు, బచ్చలి రవి, కొండల్, మహేష్, నరేందర్, తదితరులు సభకు తరలి వెళ్లారు.

# రోహింగ్యాలతో దేశం మనుగడకు ముప్పు

### రోహింగ్యాలను భారత్ నుండి బహిష్కరించాలి : ఓర్స్ స్వామి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** దేశంలోకి అక్రమంగా చొరబడ్డ వారిపై ప్రశ్నిస్తున్న నేతలపై రెక్కి నిర్వహించడం అంటే ఇది దేశ భద్రతకు సవాలు విసరడం లాంటిదని ఓర్స్ స్వామి ఆందోళన వ్యక్తం చేశారు. రోహింగ్యాలు అక్రమంగా భారతదేశంలోకి చొరబడి దేశ మనుగడకు ముప్పుగా మారారని ఇది దేశ భద్రతకు సవాలు విసురుతోందని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమంగా చొరబడ్డ రోహింగ్యాలను వెంటనే దేశం నుంచి బహిష్కరించి అక్రమ వలసలకు అడ్డుకట్ట వేయాలని, బడంగ్పేట్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ పరిసర ప్రాంతాల్లో 20,000 మందికి పైగా రోహింగ్యాలు నివసిస్తున్నారని ఆధారాలతో మీడియా ముందు చూపించిన అందెల శ్రీరాములు యాదవ్ ఇంటి చుట్టూ రోహింగ్యాలు రెక్కీ నిర్వహించడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని ఇప్పటికైనా దేశంలో అక్రమంగా చొరబడ్డ రోహింగ్యాల పట్ల కఠిన వైఖరి అవలంబించి గట్టి చర్యలతో వీరిని వెంటనే దేశం నుండి పంపించే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని లేకపోతే భారతదేశ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని అక్రమ చొరబాటుదారులపై ప్రశ్నిస్తున్న అందెల శ్రీరాములకు భద్రత కల్పించాలంటూ ఈ దేశ పౌరుడిగా కోరుతున్నానని ఓర్స్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతిని చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొణిజేటి రోశయ్య చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి సందీప్ కుమార్, ఏఈ నితీష్ కుమార్, ఎంపీవో వి అంజిరెడ్డి, కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు



# పేద ప్రజల కోసం వంగవీటి రంగా చేసిన సేవలు మరువలేనివి

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, జులై 04 (క్రైమ్ మిర్రర్) :** పేద ప్రజల కోసం మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి రంగా చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. రంగా గారి 78వ జయంతిని పురస్కరించుకుని కేపీహెచ్బీ కాలనీ బస్టాండ్ లో ఉన్న రంగా విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఆయన అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ యోధుడు, దళితుల, గిరిజనుల, మైనారిటీల హక్కుల కోసం పోరాడిన ప్రజానాయకుడు వంగవీటి మోహన రంగ అని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యువ నాయకుడు గాదె శివ చౌదరి, గాలి బాలాజీ, గంధం కరుణాకర్ నాయుడు, కాపు సంఘ ప్రెసిడెంట్ భరత్, రంగమోహన్, వెంకట నాగేశ్వరావు, పున్నారావు , రాజా, గంధం రాజు, కొల్లి సత్యనారాయణ, కిలారి బాబు, పి ఆర్ నాయుడు, నల్లినికాంత్, అట్లూరు దీపక్, పృథ్వి, గంధం సోదరులు, ఇతర పెద్దలు, రంగా గారి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

**■ పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**



**కూకట్ పల్లి, జులై 04 (క్రైమ్ మిర్రర్) :** అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ రోడ్డు నంబర్ 4 బి బ్లాక్, 6%జ% బ్లాక్, 15 బి బ్లాక్, గ్రీన్ బెల్ట్ పార్క్ సైడ్ రోడ్డు నంబర్ 14 నుండి 21 వరకు, పాపిరెడ్డి నగర్ సెంటర్ రోడ్డు 14 నుండి 16 వరకు ప్రారంభించిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను శేరిలింగంపల్లి శాసన సభ్యులు, పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సిసి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో పూర్తి చేయాలని వర్క్ ఇన్స్పెక్టర్ సూర్యంకు తెలిపారు. సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్న అధికార సిబ్బందికి కాలనీ వాసులు, కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా అధికార సిబ్బంది ఒకరికి ఒకరు సహకరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వినోద్ కుమార్, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, హనుమంతు, కేశిరెడ్డి నరేందర్ రెడ్డి, అక్కిరెడ్డి దక్షిష్ణ రెడ్డి, మహేష్, నరసింహ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# తెల్లవారి గుండెల్లో నిద్రపోయిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, జులై 04 (క్రైమ్ మిర్రర్) :** తెల్లవారి గుండెల్లో నిద్రపోయి వారి సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే సుబ్బరాజు కెపిహెచ్బి రోడ్ నెంబర్ ఒకటి నందు అల్లూరి సీతారామరాజు స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వెన్నులో వణుకు పుట్టించిన మహా యోధుడు, మన్యం ప్రజల ఆరాధ్య దైవం అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని నేటి యువతరం అందరికీ తెలిసేలా పెద్దలు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, సీనియర్ నాయకులు శ్యామలరాజు, కిరణ్ వర్మ, భీమరాజు, ప్రభాకర్ గౌడ్, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ నుండి ఎల్.బి.స్టేడియంకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నేతలు

**బాలానగర్, జులై 04 (క్రైమ్ మిర్రర్) :** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఎల్.బి.స్టేడియం లో జరుగుతున్న జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బాలానగర్ నుండి తరలి వెళ్లారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, సీనియర్ నేతలు పులి శ్రీకాంత్ పటేల్, పులి శివ కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, భరత్, బండిగా నరసింహ, మందాడి విజయ కుమారి, మట్టే ప్రసన్న కుమార్, జెల్లా శివ తదితరులు పాల్గొన్నారు.



# బోదుల బాలయ్యకు ఘన సన్మానం



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బోదుల బాలయ్య స్వీపర్ గా విధులు నిర్వర్తించి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా శుక్రవారం లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ప్రజలు బోదుల బాలయ్య - బాలమ్మ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... 30 సంవత్సరాలుగా లింగారెడ్డిగూడెం గ్రామంలో వాటర్ మెన్ గా పనిచేసి ప్రజల మన్ననలను పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్ల పర్వతాలు యాదవ్, ఉప్పాగుల శ్రీనివాస్ గౌడ్, ముప్పిడి కృష్ణయ్య గౌడ్, జక్క బాలమందరెడ్డి, ఆరుట్ల యాదయ్య, బోదుల యాదగిరి, తొర్పునూరి సైదులు గౌడ్, ఊదరి నరసింహ, బోదుల మల్లయ్య, బోదుల రాములు, లక్ష్మమ్మ, ఊదరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలి

**కనగల్,క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లాలోని కనగల్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలన్నారు. హాస్పిటల్ లో ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు బాగానే వస్తున్నారని పేషెంట్లు రోజుకి 60 నుండి 70 మంది దాకా వస్తున్నారని బాలింతలు నెలలో ఫస్ట్ శుక్రవారం నాడు వందమందికి పైగా చెకప్లకు వస్తున్నారని చెప్పారు. పాము కాటుకు వచ్చే పేషంట్లని నల్గొండకు పంపిస్తున్నారని బాలింతలను నెలకు మూడుసార్లు చెక్ అప్ చేస్తున్నారు కానీ స్కానింగ్ సెంటర్ లేదు వారిని కూడా నల్గొండ హాస్పిటల్ కి పంపిస్తున్నారు కానీ సిజరింగ్ చేయడం లేదు సరైన మందులు లేక హాస్పిటల్ ఇన్సూరెన్స్ టాబ్లెట్లు గ్యాస్ టాబ్లెట్లు రావట్లేదని కాబట్టి వెంటనే చూపించుకున్న పేషెంట్స్ అందరికీ వారందరికీ సిజరింగ్ చేయడానికి కూడా డాక్టర్లు చూసుకోవాలని స్కానింగ్ సెంటర్ కూడా పెట్టాలని ఐద్వా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సుల్తానా పార్వతమ్మ సుశీల సుజాత తదితరులు పాల్గొన్నారు.



# కొమురయ్య చిత్ర పటానికి నివాళులర్పించిన సిపిఎం నాయకులు



## అందెల ఇంటిపై రోహింగ్యాల రెక్కీ

**ఫిర్యాదు చేసిన అందెల శ్రీరాములు**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఇంటి వద్ద రోహింగ్యాల రెక్కీ తీవ్ర కలకలం లేపింది. అందెల శ్రీరాములు ఇంటి వద్ద అనుమానాస్పదంగా కొంతమంది వ్యక్తులు సంచరించడంపై అనుమానంతో ఇంట్లోని వ్యక్తి వారిని ప్రశ్నించగా ఆ వ్యక్తి తన యొక్క వాహనాన్ని అక్కడే వదిలి పారిపోవడం జరిగిందని ఆ వాహనాన్ని పరిశీలించగా అందులో పెట్రోల్ బాటిల్ తో పాటు సుత్తి రాడ్స్ లాంటి వస్తువులు ఉన్నాయని మీర్పేట్ పోలీస్ స్టేషన్లో బిజెపి రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షులు పతంగి రాజ్ భుపాల్ గౌడ్, మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శంకర్ రెడ్డి తో కలిసి శ్రీరాములు మీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ దేశంలోకి అక్రమంగా చొరబడ్డ రోహింగ్యాల పై తన పోరాటం ఆగదని హిందువులంతా ఏకతాటిపై అక్రమచొరబాటు దారులపై పోరాటం చేయాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి.

**అధికారులను ఆదేశించిన డీపిఓ సుధారాణి.**

**ఏక్ మామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలించిన డీపిఓ.**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా పంచాయతీ రాజ్ అధికారిని సుధారాణి అధికారులను ఆదేశించారు.శుక్రవారం నవాబ్ పేట్ మండలం ఏక్ మామిడి గ్రామంలో డీపిఓ సుధారాణి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి నిర్మాణం పనులను దశలవారీగా పూర్తి చేస్తూ సంబంధిత ఫోటోలు వివరాలను వెబ్ సైట్లో తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి నేరుగా తీసుకురావాలని అన్నారు.అదే విధంగా ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు పూర్తి చేసేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు.ఇండ్ల నిర్మాణ పనులు పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.డిపివో వెంట ఎంపిఓ విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శిని అర్చన,మాజీ సర్పంచ్ రఫి ఉన్నారు.







**చిట్యాల క్రైమ్ మిర్రర్:** దొడ్డి కొమురయ్య మరణం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో ఏర్పాటు చేసిన కా, దొడ్డి కొమురయ్య వర్ధంతి సభకు వారు హాజరై మాట్లాడారు.భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిపిన మహత్తర పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు.నిజాం రజాకార్ల అండదండలతో భూస్వాములు, దొరలు,జాగీరుదారుల అరాచకాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని నేడు కొంత మంది మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల పార్టీ నాయకులు అరూరి శ్రీను, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ్, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, గుడిసె లక్ష్మీనారాయణ,రుద్రారపు పార్వతమ్మ,కడగంచి అండాలు,దేశబోయిన లింగస్వామి, వీరమళ్ళ చంద్రమౌళి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

**డివైఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్ట్**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ హామీలను అమలు చేయాలని , నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని తలపెట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా శుక్రవారం తెల్లవారుజామున అక్రమంగా డివైఎఫ్ఐ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు వడ్డగాని మహేష్ జిట్ట రమేష్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని కొట్లాడితే అరెస్టులు చేయడం ఏంటని, మేమేమైనా రాజకీయ నాయకుల వ్యక్తిగత ఆస్తులు ఏమైనా అడుగుతున్నామని, మీరు ఎన్నికల్లో ప్రకటించిన హామీలను మాత్రమే నెరవేర్చాలని కోరుతున్నామని ప్రశ్నించారు. ఎన్నికలలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీ ఊసే లేదని, నిరుద్యోగ భృతి 4000 రూపాయల మాటే లేదని, ఇంకా ఎన్నికలలో అనేక హామీలు ఇచ్చి యువతను ఈ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వస్తే వెంటనే జాబ్ క్యాలెండర్ ను ప్రకటిస్తామని, రెండు లక్షల ఉద్యోగాలు ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మాయ చేసి, మాటలు చెప్పి యువతను మోసం మండిపడ్డారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల తోటి యువతను మోసం చేయడమే కాకుండా రాజీవ్ యువ వికాసం పథకం తోటి మరోసారి యువతను ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు పంది నరేష్ మండల ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్. బూరుగు గోపికృష్ణ గోల్లి సాయి కిరణ్ పాల్గొన్నారు

## రోశయ్య సేవలు మరువలేనివి..

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ పేర్కొన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రోశయ్య చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు.పలువురు ముఖ్యమంత్రుల వద్ద ఆర్థిక శాఖ మంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలను ప్రజలు మర్చిపోలేదని, అనంతరం ముఖ్యమంత్రిగా తనదైన ముద్ర వేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవణాధికారి సత్తార్, జిల్లా విద్యాధికారి రేణుక దేవి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా యూత్ సంక్షేమ అధికారి కృష్ణవేణి, డీటీడీఓ కమలాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి : సురిగి చలపతి

మునుగోడు క్రైమ్ మిర్రర్ : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఎలగలగూడెం మాజీ సర్పంచ్ సురిగి చలపతి ప్రభుత్వాని కోరారు..గ్రామ పంచాయతీ కి చెందిన ఈదులకంటి మంజుల శేఖర్ దంపతుల ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసి భూమి పూజ చేశారు...ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు 5 లక్షల రూపాయలు సరిపోక ఇబ్బందులు పడుతున్నారు అని,ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యే ఖర్చు బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాని కోరారు..మాజీ వార్డు సభ్యులు కట్కూరి లింగస్వామి, మంజుల,సైదులు,ఉదయ్,శేఖర్, యాదయ్య,వెంకన్న,పాల్గొన్నారు..

## ఖమ్మం రోటరీ క్లబ్ ఖమ్మం సభ్యులకు అవార్డులు

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** ఖమ్మం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నల్లమోతు రవీంద్రనాథ ఇటీవలె హైదరాబాద్ లో జరిగిన డిస్టిక్ అవార్డ్స్ నైట్ 2024-25 కార్యక్రమంలో రోటరీ డిస్టిక్ 3150 కాకతీయ బెస్ట్ ప్రెసిడెంట్ సిల్వర్ అవార్డును అవార్డ్స్ కమిటీ చైర్మన్ ఆర్ టి ఎన్ డాక్టర్ పి విష్ణు బాబు డిస్ట్రిక్ట్ గవర్నర్ 2024-25 ఆర్ టి ఎన్ కె శరత్ చౌదరి ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నల్లమోతు రవీంద్రనాథ్ మాట్లాడుతూ మున్నేరు ఫ్లడ్ వరదలు వచ్చిన సందర్భంగా దాతల సహాయంతో 25 లక్షలు విలువ చేసే నిత్యవసర వస్తువులు పంపిణీ ఆ వరదలు కారణంగా నష్టపోయిన ప్రభుత్వ ఆరు స్కూలు రిపేర్ కి 16 లక్షలు ఆ ఆరు స్కూళ్లను రిపేర్ చేయించి వారికి కావాల్సిన బెంచిలు బీరువాలు టేబుల్స్ చైర్లు ట్యాబ్ వంటసామగ్రి ఆటవస్తువులు ప్రహరీ గోడ పునర్నిర్మాణం రంగులు వేయించడం వాల్ రేటింగ్ నిరుపేదల మహిళలకు కుట్టు మిషన్లు స్కూల్ విద్యార్థులకు సైకిల్ లు అందించడం.ఈ రెండింటికి కలిపి 50వేలు ఖర్చు గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందించడం రోటరీ లింబ్ సెంటర్ లో 16 లక్షలతో పేదలకు డయాగ్నస్టిక్స్ సెంటర్ ను ఏర్పాటు చేసి మార్కెట్ రేట్ కంటే సగం ధరలకు అందించడం 40 లక్షల రూపాయల ఖర్చుతో 1000 కృత్రిమ పాదాలను ఏర్పాటు చేసి దివ్యంగులకు అందించడం వైరా ఖమ్మం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థిలకు స్కూల్ యూనిఫామ్ కొరకు 2 లక్షల 50 వేలు మొత్తం ఒక కోటి రూపాయలను వివిధ సంస్థల నుండి తమవంతుగా తీసుకొచ్చి పేద ప్రజలకు ఉపయోగించినందుకు అభినందించి అవార్డు ఇవ్వడం జరిగిందని తెలిపారు.